


# పరిస్థితి

'జింబో'

ఆ రోజు మంగళవారం. మూడు కావస్తోంది. అసలే ఎండాకాలం. సూర్యుడు కసితీరా మండుతున్నాడు. రెండు ఆర్టీసీ బస్సులు టాంక్‌బండ్ పైన ఉన్న శ్రీశ్రీ విగ్రహం దగ్గర రోడ్డు పక్కన ఆగాయి. వెనక బస్సు నుంచి బిలబిలమంటూ పోలీసులు, వారి వెంట అధికారులు దిగారు. ముందున్న బస్సులోంచి ఎవరూ దిగలేదు. మొబైల్ కోర్టు బస్సు అది. ఆ బస్సు ఆర్టీసీ బస్సులాగే ఉన్నప్పటికీ కాస్త భిన్నంగా ఉంది.

డ్రైవరు సీటు వెనక ముగ్గురు కూర్చునే ఓ సీటుంది. డ్రైవరు పక్కన కూడా ముగ్గురు కూర్చునే సీటుంది. 'డ్రైవర్' వెనక సీట్లో 'మేజిస్ట్రేట్ కూర్చున్నారు. డ్రైవర్ పక్కన ఉన్న సీట్లో ముగ్గురు ఉద్యోగులు కూర్చు న్నారు. వాళ్ళు తమ రికార్డులు తీసి సర్దుకుంటు న్నారు. 'మేజిస్ట్రేట్' వెనక సీట్లో అటెండర్ సీటుంది. బస్సు ఆగగానే అతను బస్సు దిగి డోర్ పక్కన నిల్చు న్నాడు. బస్సు వెనక వైపున బస్సు వైపు ముఖం చేస్తూ ఓ కుర్చీ. దాని ముందు చిన్న టేబుల్. వాటికి రెండు వైపులా రెండు కుర్చీలు బెంచి క్లర్కులు కూర్చోవడానికి. ఆ కుర్చీల పక్కన రెండు బోన్లు. మేజిస్ట్రేట్ కుర్చీ వెనక బస్సు చివరన చిన్న స్టూలు. జరిమానాలు కట్టడానికి కౌంటర్. కోర్టు వాతావరణం ఉంది. కోర్టు కనిపించ కుండా కిటికీలకు పరదాలు.

వేడికి తల మాడుతుంది. అదోరకంగా ఉంది మేజిస్ట్రే ట్‌కి. ఆ కోర్టులో జాయినై వారం రోజులవుతుంది. ఆ వాతావరణం కొత్తగా ఉంది. నిజానికి నచ్చలేదు. తను చదువుకున్న దేమిటి? చేస్తున్న ఉద్యోగ మేమిటి? మామూలు కోర్టులకీ ఈ కోర్టుకీ ఎంత భేదం? అడ్వ కేట్లు ఉండరు. వాదనలు ఉండవు. సాక్షుల విచారణ ఉండదు ఏమీ ఉండదు. ఒకే ఒక ప్రశ్న ఉంటుంది. 'నేరం చేశావా?' తల ఊపడం తప్ప వేరే సమాధానం ఉండదు. తోచిన జరిమానా విధించడం. ఎంత దరి ద్రంగా ఉంది పరిస్థితి. కేసుల గురించి రోడ్డు మీదికి రావడం.

బ్రెయిన్‌తొ పని లేకుండా యాంత్రికంగా జరి మానాలు వేయడం. ఏం సాధిస్తారో. ఈ కోర్టులో ఎంత శ్రమ, ఎంత ఖర్చు. రెండు బస్సులు నిద్రించడం. ఇద్దరు డ్రైవర్లు, ఆరుగురు కానిస్టేబుళ్ళు. ఆరుగురు టి.టి.ఐ. లు, ఒక ఎస్సై, ఓ మేజిస్ట్రేట్, కోర్టు స్టాఫ్. సరైన వ్యాపకమూ లేకుండా కాలక్షేపం చేయడం. ఈ కోర్టేం సాధిస్తుందో. యాంత్రికంగా జరిమానాలు వేయ డానికి మేజిస్ట్రేట్ కావాలా? ఓ టి.టి.ఐ. నో గుమాస్తానో సరిపోదా అనుకున్నాడు మేజిస్ట్రేట్. తన వెంట తెచ్చు కున్న హిందూ, తెలుగు పేపరు నమిలేశాడు. ఈ ఉద్యోగమే ఓ శిక్ష అనుకుంటే సరైన వ్యాపకం లేని ఈ మొబైల్ కోర్టు ఉద్యోగం కఠిన శిక్షలా అనిపించింది.

రోడ్డు మీద వెళ్తున్న బస్సులని ఆపి టికెట్ల చెకింగ్ చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు పోలీసుల సహా యంతో. ఫుట్‌బోర్డు మీద నిల్చున్న ప్రయాణీకులని లాగి కేసులు బుక్ చేస్తున్నారు. అర్జంటు పనుల మీద వెళ్ళాల్సిన వాళ్ళు గొడవ పడ్తున్నారు. బస్సుల్ని ఆపుతూనే ఉన్నారు. 'కేసుల సంఖ్య మెల్లమెల్లిగా పెరుగుతుంది.

రోడ్డు మీద చిన్న జాతరలాగా ఉంది. తల ఊపడం తప్ప ఏమీ సమాధానం చెప్పకూడదని వార్నింగులు ఇస్తున్నారు. జవాబు చెబితే జరిమానా మొత్తం పెరిగిపోతుందని భయపెడ్తున్నారు.




ఎందుకే ఆదుబారా?

ఈ చిల్లర ఖర్చు చేయకుండా కూడబెడితే కాశీకి వెళ్ళొచ్చుకదే?"


"దానికేం అత్తయ్యా పదిహేను రోజులు తిండి మానేస్తే ఏకంగా వైకుంఠమే చేరొచ్చు!" అంది కోడలు.

—సిరిసిల్ల రశీద్ (దోస్కల్)

పది చలానులు రెడీ కాగానే వాటిని తిసుకొని వచ్చి క్లర్కులకి ఇచ్చాడు కానిస్టేబుల్. వాటిని రాసుకోవడం మొదలుపెట్టారు. వాళ్ళు వచ్చి బెంచి క్లర్కులు ఉండే స్థానాల్లో కూర్చున్నారు. మేజిస్ట్రేట్ కూడా వచ్చి తన కుర్చీలో కూర్చున్నాడు. అటెండర్ తలుపు ముందు నిల్చుని పోలీసులు వెచ్చిస్తున్న చలానుల్ని క్లర్కులకి అందజేస్తున్నాడు. పది కేసులు రాయడం పూర్తయిన తరువాత కేసులు పిలవడం మొదలు పెట్టారు.

ఒక వ్యక్తి వచ్చి బోనులో నిల్చున్నాడు.
"ఫుట్‌బోర్డు పైన నిల్చొని ప్రయాణం చేసావా?" మేజిస్ట్రేట్ ప్రశ్న.

తలపడం మినహా జవాబు లేదు.
'యాభై రూపాయలు జరిమానా లేదా వారం రోజులు జెయిలు'
కాగితాల మీద రాస్తూ చెప్పాడు మేజిస్ట్రేట్. అతన్ని పోలీసులు తీసుకుని పొయ్యారు. ఆ చలానుని వెనక ఉన్న క్లర్కుకిచ్చాడు అటెండర్.
ఆ తర్వాత ఇంకొకరొచ్చారు.




"ఏమండీ... పొరుగింటి పార్వతమ్మకు వాళ్ళాయన మూడువేల రూపాయలు పెట్టి పట్టుచీర కొనిచ్చాడు. మీరూ కొనివ్వరూ.."

"ఎదురింటి కనకారావు— వాళ్ళావిడకు విడాకులిచ్చాడట. మరి నన్నూ ఇవ్వమం టావా?"

— శ్రీనివాస్

'టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసారా?'
తల వూపడం తప్ప జవాబు లేదు.
'వంద రూపాయలు జరిమానా లేదా పది రోజులు జెయిలు'

మళ్ళీ ఇంకొకరు —
'ఆడవాళ్ళ సీట్లో కూర్చున్నావా?'
దీనికీ తల వూపడమే సమాధానమైంది.
'యాభై రూపాయలు జరిమానా లేదా వారం రోజులు జైలు'
ఇంకొకరు —

'ఫుట్ బోర్డు పైన టిక్కెటు లేకుండా ప్రయాణం చేస్తు న్నావని నేరం మోపారు, నిజమేనా?'
తల వూపడం తప్ప జవాబు లేదు.
'వంద యాభై జరిమానా కట్టని పక్షంలో పది రోజులు జెయిలు'

యాంత్రికంగా ప్రశ్నిస్తూ జరిమానాలు విధిస్తూ వెళ్తున్నారు మేజిస్ట్రేట్. కాస్సేపటికి ఓ కుర్రావాడ్ని తీసుకుని వచ్చారు. భయపడ్తూ భయపడ్తూ బోనులో నిల్చున్నాడు.

'టిక్కెట్టు లేకుండా ఫుట్ బోర్డు మీద ప్రయాణం చేస్తున్నావట, నిజమేనా?
తల వూపడమే సమాధానమైంది.
'వందయాభై జరిమానా. కట్టని పక్షంలో పది రోజులు జెయిలు' చెబుతూ రాశాడు.

అలా రొటీన్‌గా చెబుతూ పోతూనే ఉన్నాడు మేజి స్ట్రేట్. చలాన్లు అటెండరు దగ్గరికి, అక్కడ్నించి కర్క్ దగ్గరికి, అక్కడ్నించి బెంచి క్లర్క్ దగ్గర్నించి మేజిస్ట్రే ట్‌కి, ఆ తర్వాత అటెండర్‌కి అక్కడ్నించి జరిమానా వసూలు చేసే క్లర్క్ దగ్గరికి వెళ్తూనే ఉన్నాయి.

నలభై కేసులు వచ్చినట్టున్నాయి. బస్సులో చిన్న ఫ్యాను గిర్రున తిరుగుతున్నప్పటికీ ఆ ఎండలో , ఆ కోటులో ఆ బస్సులో కూర్చోవడం నిజంగా నరకంలాగే ఉంది. అందులో ఈ జరిమానాలు విధిస్తూ కూర్చోవ డం. హుస్సేన్ సాగర్ అప్పుడప్పుడూ తన కాలు ష్యాన్ని వీస్తూనే ఉంది. బుద్ధుడు మౌనంగా భరిస్తూనే ఉన్నాడు. మేజిస్ట్రేట్ కర్చీఫ్ తీసుకొని ముఖాన్ని తుడు చుకున్నాడు. బయట సందడి కాస్త తగ్గింది. కొంత మంది జరిమానాలు కడ్తున్నారు. కొంతమంది కట్టనట్టు న్నారు. రసీదుల మీద సంతకాలు చేస్తూనే ఉన్నారు.

నాలుగున్నర దాటింది. విసుగ్గా ఉంది మేజిస్ట్రేట్‌కి. ఎప్పుడు ఇంటికి వెళ్ళిపోదామా అన్పిస్తుంది. ఆ వాతా వరణంలో ఎవరికైనా అట్లాగే అన్పిస్తుంది. కొత్త కేసులు తీసుకు రావద్దని అటెండర్‌తో చెప్పి పంపించాడు.
'అందరూ జరిమానాలు కట్టారా' అడిగాడు క్లర్క్‌ని
'నలుగురైదుగురు కట్టాలి సార్' జవాబిచ్చాడు.
జరిమానా కట్టని వాళ్ళ చలాన్లు తీసుకొని జైలు వారెంట్లు ప్రిపేర్ చేయమన్నాడు. అయిదు గంట లైంది. మూడు వారెంట్లు తెచ్చారు. వాటిమీద సంత

కాలు చేశాడు. మిగిలిన ఇద్దరి జరిమానా మొత్తానికి కూడా రసీదులు రాయించి సంతకం చేశాడు.

'నాకు పనుంది, నేను వెళ్ళిపోతాను. ఆ ఇద్దరూ డబ్బుకడితే రసీదులివ్వండి. లేనట్టైతే వారెంట్లు ఇచ్చి పంపండి. అరగంట సేపు వెయిట్ చేయండి' స్టాఫ్‌కి చెప్పాడు మేజిస్ట్రేట్.

స్టాఫ్ ఈ బస్సు నుంచి ఆ బస్సుకి మారారు. మొబైల్ కోర్టుతో బాటు మేజిస్ట్రేట్ వెళ్ళిపోయాడు.

బాబూ— నువ్వు ఎక్కడున్నా తిరిగి రావాలి. ఎంసెట్‌కి చదవకపోయినా ఫరవాలేదు. మూడు రోజులుగా నీ గురించి తెలిసిన స్థలాల్లో అంతటా వెదికాం. నీ గురించి వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నాం—

అమ్మానాన్న

తనిచ్చిన ప్రకటన అప్పటికి నాలుగుసార్లు చదివాడు అనందరావు. అడ్రసిచ్చాడు. ఫోన్ నెంబరిచ్చాడు. ఆచూకీ తెలిసిన వాళ్ళకి బహుమతి ఇస్తానని రాసాడు. కొడుకు కన్పించడంలేదని తెలిసినప్పటి నుంచి అతని మనసు మనసులో లేదు. ఒక్కగానొక్క కొడుకు. ఎంసెట్‌కి ప్రిపేర్ కావడానికి హైదరాబాద్ వెళ్ళాడు. పరీక్ష రెండు రోజులు ఉందనగా కన్పించినాడంటే మళ్ళీ కన్పించలేదు. కోచింగ్‌కి వెళ్ళి తిరిగి ఇంటికి రాలేదు. ఆరోజు తెల్లవారి అతని చెల్లెలు రమ ఈ విషయం ఫోన్ చేసి చెప్పింది. ఆనందరావు పరుగున హైదరాబాద్ వెళ్ళాడు. స్నేహితుల్ని బంధువుల్ని విచారించాడు. పోలీసులకి రిపోర్ట్ ఇచ్చాడు. ఫలితం లేకపోయింది. చివరకు ఈ ప్రకటన ఇచ్చాడు.

కొడుకు అలా ఎందుకు చేశాడు అర్థం కాలేదు. ఇంటర్మీడియట్‌లో మంచి మార్కులొచ్చాయి. డాక్టరవుతాడనుకొన్న కొడుకు ఆలా ఎందుకు అంతర్థానమయ్యాడో అర్థంకాలేదు. మనసంతా ఖాళీగా ఉంది. ఎంత ఆలోచించినా ఏమీ అర్థం కాలేదు. భార్య లోపల ఏడుస్తుంది. చెల్లీ, తల్లి ఆమెను ఓదార్చుతున్నారు. కొడుకు వస్తాడన్న ఆశ ఆనందరావుకి ఏమూలో ఉంది.

పదకొండు కావొస్తుంది. పోస్ట్‌మెన్ రామయ్య తమ ఇంటి ముందు కన్పించగానే ఆనందరావుకి పట్టరాని ఆనందం వేసింది. పరుగున వెళ్ళి రామయ్య దగ్గర్నుంచి కార్డు అందుకున్నాడు.

"నాన్నా త్వరగా వచ్చి నన్ను విడిపించు. ఎంసెట్ పోయింది. సంవత్సరం వృధా అయిపోయింది"

శ్రీకాంత్
ముషీరాబాద్ జెయిల్
హైదరాబ్గాద్

కొడుకు ఆచూకీ తెలిసిందని సంతోషపడాలా, జైల్లో ఎందుకున్నాడోనని ఆందోళన చెందాలో అర్థం కాలేదు. కానీ పరుగున వెళ్ళి ఆ సంగతిని ఇంట్లో వాళ్ళకి చెప్పాడు. వెంటనే హైదరాబాద్‌కి బయల్దేరాడు. రెండు గంటలకి జైలు చేరుకున్నాడు. కొడుకుని కలిశాడు. వివరాలు తెలుసుకున్నాడు దుఃఖం పొంగి పొర్లు కొచ్చింది.

★ ★ ★

ఆ రోజు శనివారం. మొబైల్ కోర్టు లేదు. కానీ ఆఫీసులో ఉండాల్సిందే. అంబర్‌పేట శ్మశాన వాటికకి ఎదురుగా ఉన్న సందులో మారుమూల నింబోలిఅడ్డలో ఉన్న క్వార్టర్ల మధ్య కోర్టు సైలెంట్ ఉంది వాతావరణం ఆనందరావు కష్టంగానే కనుక్కున్నాడు. ఆదుర్దాగా లోపలికి వెళ్ళాడు. పెద్దగది. మూడు టేబిల్లు, నలుగురు మనుషులు కూర్చుని ఉన్నారు. టైప్‌మిషన్ కూడా ఉంది. ఏ పనీ లేక బాతాకానీ కొడ్తున్నారు. మామూలు కోర్టులో ఉండే హడావిడి అక్కడ ఎంత మాత్రమూ లేదు.



"అ మ్మాయి కింద నిల్చున్నది ఈ వాక్యాన్ని ఇంగ్లీషులో చెప్పు? అడిగాడు మాస్టారు.

"మిస్ అండర్ స్టాండ్ సార్!" అన్నాడు విద్యార్థి.

—సిరిసిల్ల రశీద్ (దోస్కల్)

మధ్యలో ఉన్న టేబిల్ దగ్గర కూర్చొన్న హెడ్‌క్లర్క్ దగ్గరికి వెళ్ళాడు ఆనందరావు.

"ఏం కావాలండీ" ప్రశ్నించాడు. కూర్చోమని కుర్చీ చూపిస్తూ.

"జరిమానా కట్టడానికి వచ్చాను" అంటూ కుర్చీలో కూర్చున్నాడు.

"ఎవరిది"

"మా అబ్బాయి శ్రీకాంత్‌ది.

"కేసు నెంబరు వుందా"

"వుంది" చెప్పాడు.

క్లర్క్‌ని పిలిచి ఫైల్ తీసుకురమ్మని చెప్పాడు. క్లర్క్ తెచ్చాడు.



నేను విన్నది నిజమేనారా గోపీ? పెళ్ళి కాగానే వేరుకాపురం పెట్టావటగా?"

"నువ్వు విన్నది అబద్ధం రా శంకర్! గిట్టని వాళ్ళెవరో అలా చెప్పి ఉంటారు. మా ఆవిడతో సరిపడక— మా అమ్మానాన్నే ఇంట్లోంచి వెళ్ళిపోయి— వేరు కాపురం పెట్టారు అంతే"

— శ్రీనివాస్

"ఇంత ఆలస్యం చేసారేమిటి?"

"ఈ రోజు ఉదయమే ముషీరాబాద్ జైలు నుంచి ఉత్తరం వచ్చింది. వెంటనే పరుగెత్తుకొచ్చాను" వివరాలు చెప్పాడు ఆనందరావు.

డబ్బు తీసుకొని వెంటనే రసీదూ, రిలీజ్ ఆర్డరూ తయారుచేసి మేజిస్ట్రేట్ రూంలోనికి వెళ్లాడు హెడ్ క్లర్క్.

చిన్న గది. మేజిస్ట్రేట్ ముందు చిన్న టేబిల్. దాన్ని ఆనుకొని రెండు కుర్చీలు. పక్కనే స్టూలు. దానిమీద ఫోన్ భారంగా తిరుగుతున్న ఫాన్ నిర్వ్యాపకంగా వున్న మేజిస్ట్రేట్ క్లర్క్ సంతకం కోసం రావటంతో 'ఏమిటీ' అన్నట్టు చూసాడు.

"జరిమానా రసీదు సార్" అన్నాడు. రసీదుని కంప్లెయింట్‌ని చూసాడు. పేరు శ్రీకాంత్. వయస్సు పద్దెనిమిది. ఫుట్ బోర్డు మీద టిక్కెట్టు లేకుండా ప్రయాణం. నేరం ఒప్పుకున్నాడు. నూటయాభై రూపాయల జరిమానా. జరిమానా కట్టలేని పక్షంలో పదిరోజుల జైలు. నాలుగు రోజుల నుంచి ఆ అబ్బాయి జైల్లో.

"ఎవరొచ్చారు"

"ఆ కుర్రవాడి తండ్రి వచ్చాడు సార్"

"ఏ వూరు వాళ్ళది"

"కామారెడ్డి సార్"

"ఇంత ఆలస్యం ఎందుకైంది"?

"వాళ్ళకి ఈ రోజే తెల్సిందిట సార్, ఆ అబ్బాయి కార్డు రాసాడట జైలు నుంచి.

ఆనందరావు పడిన నాలుగు రోజుల నరకయాతనని మేజిస్ట్రేట్‌కి వివరించాడు హెడ్‌క్లర్క్.

మేజిస్ట్రేట్‌కి తల దిమ్మెక్కిపోయింది. రసీదు మీద, విడుదల ఉత్తర్వు మీద సంతకం చేసి వెంటనే జైలుకి పంపించమని చెప్పాడు. ఆనందరావుని చూడాలనిపించింది. కానీ ధైర్యం చాలలేదు.

ముష్టి నూటయాభై రూపాయలు అవి లేకపోవడంవలన నాలుగు రోజుల మానసిక నరకయాతన. విలువైన సంవత్సర కాలం గంగలో కల్సిపోయింది. ఆ నరకయాతనకి ఎవరైనా ఖరీదు కట్టగలరా? ఇంతకీ ఆ కుర్రవాడు చేసిన నేరమేమిటి? ఫుట్ బోర్డుమీద టిక్కెట్టు లేకుండా నిల్చున్నాడు. కండక్టర్ అప్పటికింకా వచ్చివుండడు. సరిపోయినన్ని బస్సులే వుంటే ఫుట్ బోర్డుమీద నిల్చోవల్సిన ఖర్మేమిటి? నిల్చున్నాడే అనుకో — ఆ సంగతి వివరించవచ్చు కదా — వివరిస్తే ఇంకా ఎక్కువ జరిమానా విధిస్తారన్న భయం. ఇంతకీ ఎవరిది తప్పు? సరిపోయేటన్ని బస్సులు వేయని ఆర్టీసీదా? అమాయకత్వం వల్ల ఏమీ చెప్పుకోలేకపోయిన ఆ కుర్రవాడిదా? మొబైల్ కోర్టులను ఏర్పాటుచేసిన ప్రభుత్వానిదా? జరిమానా తరువాత చెల్లించవచ్చని చెప్పని క్లర్కులదా? ఎక్కువ జరిమానా విధించిన తనదా? ఎవరిది తప్పు? తమది తప్పు కాదని చెప్పడానికి ఎవరి కారణాలు వాళ్ళకున్నాయి. అయినా అందరూ కారకులే. పరిస్థితి కూడా కారణమే. బాధితుడు మాత్రం ఆ కుర్రవాడు. ఒక చిన్న సంఘటన కూడా జీవితాన్ని ఎంత చిన్నాభిన్నం చేస్తుందో ఆలోచనల్లో పడిపోయ్యాడు మేజిస్ట్రేట్.

●